క్లుప్తంగా

తాగునీటి అవసరాలకు 5500 క్యూసెక్కులు విడుదల

శావల్యాపురం: మంచినీటి అవసరాల నిమిత్తం 5500 క్యూసెక్కుల సాగర్ జలాలను ప్రభుత్వం విడుదల చేసిందని ఎన్ఎస్పీ డీఈ చాట్రగడ్డ రామారావు ఆదివారం అన్నారు. డీఈ మాట్లాడుతూ సాగర్ జలశయం పరిధిలో తాగునీటి కోసం సాగర్ జలాలు విడుదల చేశామని, సాగర్ జలాలు వృథా చేయరాదన్నారు. చేపల చెరువులకు వినియోగించరాదని, అవిధంగా చేస్తే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈవిషయంపై ఇప్పటికే పోలీసు అధికారులతో మాట్లాడినట్లు వివరించారు. మండలంలోని పోట్లూరు శివారు గ్రామమైన అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు 900 క్యూసెక్కులు సాగర్ జలాలను విడుదల చేశామన్నారు. ఈనెల 17 నుంచి పల్నాడు జిల్లా పరిధిలో ఉన్నటువంటి మంచినీటి చెరువులతో పాటు కుంటలు, వాగులు అన్నీ సాగర్ జలాలతో నింపాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతానికి 5 టీఎంసీలు నీటిని మాత్రమే కేటాయించిందని, మరో 3 టీఎంసీలు నీటి వినియోగానికి సంబంధించిన అనుమతులు త్వరలో వస్తాయన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరుకున్న ఈవీఎంలు

నాదెండ్ల: లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలకు ఉపయోగించనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు శనివారం రాత్రి చిలకలూరిపేట కు చేరుకున్నాయి. నరసరావుపేట మార్కెట్ యార్డులో రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం శనివారం ఉదయం 8 గంటలకు మొదట పార్లమెంటు ఎన్నికకు సంబంధించి, రాత్రి 11 గంటల సమయంలో అసెంబ్లీ ఎన్నికకు సంబంధించిన ఈవీఎంలు చిలకలూరిపేట వచ్చాయి. వీటిని అధికారులు గణపవరంలోని సీఆర్ కళాశాలకు తరలించారు. నియోజకవర్గంలోని 241 పోలింగ్ స్టేషన్ లకు సంబంధించి 289 బ్యాలెట్ యూనిట్‌లను, 289 కంట్రోల్ యూనిట్‌లను, 341 వీవీ ప్యాట్ మెషీన్లను స్ట్రాంగ్‌రూమ్‌లో ఉంచారు.

బీసీలు ఐకమత్యంగా ఉండాలి

బొల్లాపల్లి: బీసీ కులాలు ఐకమత్యంగా ఉండాలని బీసీ కార్పొరేషన్ చైర్మన్ (ముదిరాజ్) కె.వెంకటనారాయణ అన్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామంలో బీసీల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. బీసీలందరూ కలిసి పనిచేయాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచ్ ఎం.చినవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు

ఆ పార్టీ యడ్లపాడు మండల అధ్యక్షుడు, మరో 30 కుటుంబాలు చేరిక



చిలకలూరిపేట: జనసేన పార్టీని టీడీపీకి తాకట్టుపెట్టి, పార్టీని నమ్ముకున్నవారిని నట్టేట ముంచిన ఆ పార్టీ అధినేత తీరు నచ్చక, విశ్వసనీయత కలిగిన వైఎస్సార్ సీపీ వైపు జనసేన నాయకులు, కార్యకర్తలు అడుగులు వేస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. యడ్లపాడు మండల జనసేన అధ్యక్షుడు గళ్లా వెంకటరావు, ఉన్నవ గ్రామానికి చెందిన మరో 30 కుటుంబాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో ఆదివారం చేరారు. వారికి పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గళ్లా అప్పారావు, గళ్లా శ్రీనివాసరావు, గళ్లా పూర్ణ, గళ్లా వీరరాఘవయ్య, గురిజేపల్లి బాజి, గళ్లా బుచ్చయ్య, జి.శ్రీనివాసరావు, గళ్లా బ్రహ్మయ్య, ప్రత్తిపాటి వేణు, యాకోబు, దావీదు, అశోక్, పవన్, సాగర్, రాజుపాలెం సత్తెయ్య, ఖరీదు పూర్ణచంద్ర, సీహెచ్ నరసింహరావు, దంటు ఏసోబు, కాంద్రు ప్రసాద్, పలకలూరు సుబ్బయ్య, సురేష్, చాగంటి సుబ్బారావు, కొత్తపల్లి శ్రీనివాసరావు, కాకుమాను శ్రీను, ఇంటూరి సాంబశివరావు, మన్నవ సలోమాన్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకుడు...

చిలకలూరిపేట: పట్టణంలోని 38వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కుప్పాల శ్రీనివాసరావు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు సమక్షంలో ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయనకు మనోహర్ నాయుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ప్రపంచ మేధావి అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కావటి మనోహర్ నాయుడు



బొల్లాపల్లిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు బొల్లా గిరిబాబు

- భారతరత్న అంబేడ్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సుపరిపాలన చేస్తున్న సీఎం జగన్
- వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: సమసమాజ స్థాపనే భారతరత్న అంబేడ్కర్ లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని బ్యాంకు కాలనీలోని పార్టీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్‌నాయుడు మాట్లాడుతూ దేశభవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసిన ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. నేటి యువత అంబేడ్కర్ భావజాలాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన కొనసాగిస్తున్నారని వెల్లడించారు. అనంతరం ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ మైలా రాజేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ దేవినేని శంకరరావు, నాదెండ్ల జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు, నాయకులు బండారు జయకుమార్, చింతపల్లి విల్సన్, గోపతోటి జాన్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో సుపరిపాలన ...

నరసరావుపేట: ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సుపరిపాలన అందజేశారని నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలిసి పట్టణ నడిబొడ్డున ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సమసమాజం కావాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగం



నాదెండ్లలో అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ద్వారా రిజర్వేషన్లు అమలుచేశారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సీఎం జగన్ సామాజిక న్యాయసాధనకోసం కృషిచేస్తున్నారన్నారు. మాదిగ, గిరిజన కార్పొరేషన్ల డైరక్టర్లు కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు గంటినపాటి గాబ్రియేలు, వంపుగుడి జాన్, మాజీ కౌన్సిలర్ నెలటూరి మురళి పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది అంబేడ్కర్..

చిలకలూరిపేటటౌన్: సమాజానికి జ్ఞాన చికిత్స చేసి దేశంలో నిమ్న జాతుల ఆశాజ్యోతిగా చరిత్రలో నిలిచిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహరావు తెలిపారు. చిలకలూరిపేట మండలం మద్దిరాలలోని పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ముందుగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రజితాంబిక, ఉపాధ్యాయులు అంబేడ్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా జేఎన్వీ వైఎస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

నరసరావుపేట ఈస్ట్: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ, దేశానికి డాక్టర్ అంబేడ్కర్ అందించిన సేవలను కొనియాడారు. సంఘం తాలూకా అధ్యక్షురాలు ఎం.ఫ్లోరెన్స్, కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంచాల శ్రీనివాసరావు, క్రోసూరు యూనిట్ అధ్యక్షుడు శ్యాంసన్, చలమారెడ్డి, లక్ష్మీజ్యోతి పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

పల్నాడుజిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు మానం సుబ్బారావు, కార్యదర్శి సి.సి.ఆదెయ్య, సహాయ కార్యదర్శి పచ్చల నాగభూషణం, అంబటి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి : మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా ఆదివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తొలుత ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి యాదవ్, సర్పంచ్‌లు శిఖా జోత్స్న, ఒంగోలు సుబ్బారావు, మాజీ ఎంపీపీ పత్రా కోటేశ్వరరావు, నాయకులు బొల్లా గిరిబాబు, పృథ్వీ, బత్తి గురవయ్య, కిన్నెర దేవయ్య, ఆడకా లింగరాజు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.ఎ. విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.

మహనీయుడు అంబేడ్కర్..

నాదెండ్ల: దేశ స్థితిగతిని మార్చిన మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్ అని పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అద్దంకి బాబుమాదిగ పేర్కొన్నారు. నాదెండ్ల గ్రామం చైతన్య నగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాతులూరు, గణపవరంతో పాటూ పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కొండెపోగు క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు కృష్ణ మాదిగ, సభ్యులు హర్ష, రమేష్ పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి, పట్టణంలోని పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే దాడులు

సీఎం వైఎస్ జగన్‌పై దాడికి నిరసన వ్యక్తం చేసిన శ్రేణులు



పెట్లూరివారిపాలెంలో హైవేపై రాస్తారోకో చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

నరసరావుపేట రూరల్: మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న అపూర్వ ఆదరణను చూసి ఓర్వలేకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై టీడీపీ శ్రేణులు దాడికి దిగాయని ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ పెట్లూరివారిపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. గుంటూరు – అనంతపురం హైవేపై రాస్తారోకో చేశారు. చంద్రబాబు డౌన్‌డౌన్, టీడీపీ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దాదాపు గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమం సర్పంచ్‌లు మేకల మురళీ, అడపా ప్రసాదు, జిర్రా లాజర్, మిట్టా శ్రీను, చల్లా నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లు విసిరి హత్యా యత్నానికి పాల్పడిన ఘటనను నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రమైన రొంపిచర్లలో కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్‌వే పై మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ధర్నా చేస్తున్న నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, పడాల చక్రారెడ్డి, నాగిరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పోతులూరి సుబ్బారెడ్డి, గెల్లి కోటిరెడ్డి, కల్లి వెంకటరెడ్డి, దిబ్బయ్య, కె.వెంకయ్య, కొమ్మారెడ్డి రామిరెడ్డి, గెల్లి మల్లిఖార్జునరెడ్డి, పల్లకి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో కొవ్వొత్తుల ర్యాలీ ..

వినుకొండ(నూజెండ్ల): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రలో రాళ్ల దాడి జరగడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నుంచి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. పార్టీ కార్యాలయం వద్ద నుంచి శివయ్యస్థూపం సెంటర్ వద్దకు చేరుకొని టీడీపీ వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పీఎస్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రాళ్ల దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఎన్నికల కమిషన్ స్పందించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్‌యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, ఎంపీపీ జయరామిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఎంఎస్‌కే బాషా, గంటా కాలేషాలతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

బొల్లాపల్లి: స్వారత్రిక ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సరావుపేట డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ అన్నారు. మండలంలోని నాయుడుపాలెం, సంగీనీడుపాలెం, వెల్లటూరు, బొల్లాపల్లి గ్రామాల్లో ఆదివారం కేంద్ర బలగాలతో స్థానిక పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డీఎస్పీ ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్గించారు. ప్రశాంతంగా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి అల్లర్లకు, గొడవలకు పాల్పడినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్గించారు. వినుకొండ టౌన్, రూరల్ సీఐలు సాంబశివరావు, యు.సుధాకర్, బండ్లమోటు ఎస్ఐ డి.చెన్నకేశవులు, కేంద్ర బలగాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం

వినుకొండ టౌన్: వివాహాది శుభ కార్యక్రమాలకు వెళ్లి వస్తూ ఫొటోగ్రాఫర్లు బైక్ ప్రమాదాలకు గురికావడం చాలా బాధాకరం అని పట్టణ సీఐ సాంబశివరావు పేర్కొన్నారు. వినుకొండ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సాధారణ సమావేశం, వంగపల్లి బ్రహ్మం అధ్యక్షతన పట్టణంలోని ఒక పాఠశాలలో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ సాంబశివరావు మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఫొటోగ్రాఫర్ వినోద్ కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.10వేలు మృతుని భార్య రూప, పిల్లలు సంజయ్, ధనుశ్రీలకు ఆయన అందచేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు కేశనపల్లి సుబ్బారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన వినోద్ కుటుంబానికి అసోసియేషన్ అండగా నిలుస్తుందంటూ, అసోసియేషన్ తరపున రూ.72,500లను కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్ రాయల్, శ్యామ్, మల్లిఖార్జున్, గణేష్, వెంకటేష్, నాని, నాగూర్, బ్రహ్మం, కన్నయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలోనే బీసీలకు పెద్దపీట

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ఈపూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేశామని వినుకొండ శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని ఈపూరులో మండల స్థాయి బీసీ నాయకుల ఆత్మీయ సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో ప్రతిఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేదలు లబ్ధిపొందారన్నారు. మళ్లీ వైఎసార్ సీపీ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందన్నారు. నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా పి.అనిల్‌కుమార్‌యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుటుంబసభ్యుల ప్రచారం ...

వినుకొండ(నూజెండ్ల): ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబసభ్యులు పట్టణంలోని 10,11,14 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన కుమార్తె మణికుమారి, కోడలు స్వప్నలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రతిఒక్కరికీ తెలియజేస్తూ, ఇటువంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వినుకొండలో బొల్లా బ్రహ్మనాయుడును గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జెండా మళ్లీ ఎగరేద్దాం

చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు



గొరిజవోలులో జనంతో మమేకం అవుతున్న కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: నియోజకవర్గంలో మరోమారు వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని 27వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. మనోహర్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు.కౌన్సిలర్ అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మాజీ అధ్యక్షుడు సుభాని, నాయకులు బక్షు మేస్త్రి, అన్నపరెడ్డి ఈశ్వర్, ఏకాంబరం సునీత, వెంకటేష్, సీతయ్య, మౌలా, నరేంద్ర, ప్రసన్న, కరిముల్లా, ఫరీద్, చంద్రం, శ్రీనివాసరావు, శేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

గొరిజవోలులో రోడ్‌షో..

నాదెండ్ల: నాదెండ్ల మండలంలోని గొరిజవోలు గ్రామంలో ఆదివారం రాత్రి వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పర్యటించారు. పార్టీ శ్రేణులతో కలిసి ప్రచార వాహనం ఎక్కి రోడ్‌షో నిర్వహించారు. గడచిన ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు వైఎస్సార్ సీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. దూరదృష్టి కలిగిన జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం మనందరి అదృష్టం అన్నారు. మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి, సర్పంచ్ గొర్రెపాటి గృహలక్ష్మి, ఎంపీటీసీ గేరా సుహాసిని, జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలువలో ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు

బొల్లాపల్లి: నాగార్జున సాగర్ ప్రధాన కుడికాలువకు స్నేహితులతో ఈతకు వెళ్లి ఓ యువకుడు గల్లంతైన సంఘటన ఆదివారం జరిగింది. మండలంలోని పేరూరుపాడు గ్రామానికి చెందిన పత్తి శ్రీనాథ్ తన స్నేహితులతో పాటు వెల్లటూరు గ్రామ సమీపంలోని నాగార్జున సాగర్ ప్రధాన కుడికాలువకు ఈతకు వెళ్లారు. వీరిలో శ్రీనాథ్ గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కాలువ వద్దకు చేరుకుని గాలింపు చేపట్టారు. తల్లిదండ్రులు సుబ్బారావు, రమణకు ద్వితీయ కుమారుడు శ్రీనాథ్ అవివాహితుడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.